# తొలి అక్షరం

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 12 పేజీలు - 6 శుక్రవారం 06 డిసెంబర్ 2024


## సిద్దిపేటలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**తొలి అక్షరం/సిద్ధిపేట,డిసెంబర్ 5:** కొండాపూర్‌లోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పరామర్శించేందుకు ఆయన నివాసానికి వెళ్లిన మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ సిద్ధిపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరీశ్‌రావును వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఇక కౌశిక్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. హరీశ్ రావును అదుపులోకి తీసుకున్న పోలీసుల బలవంతంగా కారులో ఎక్కించారు. హరీశ్ రావును కౌశిక్ రెడ్డి నివాసం నుంచి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



- అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత
- వారికి మొదటగా ఇండ్ల కేటాయింపు
- ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల కేటాయింపు
- మొత్తంగా 4.50 లక్షల ఇండ్ల నిర్మాణం
- ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులు
- పరిపాలనా అనుమతులు కూడా ఇచ్చేశాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- లబ్దిదారుల ఎంపిక ప్రత్యేక మొబైల్ యాప్
- ఎంపికపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- సచివాలయంలో యాప్‌ను ఆవిష్కరించిన సీఎం

## ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తాం

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 5:** ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకే లబ్ధికారుల ఎంపికపై ఎలాంటి విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను జోడించి ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. గురువారం తెలంగాణ సచివాలయంలో ఈ యాప్‌ను ఆవిష్కరించారు. ఇండ్ల లబ్ధికారుల ఎంపికపై సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు విధించారు. ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం ఎంత గొప్పదైనా.. అమలులో లోపాలుంటే ప్రభుత్వంపై విశ్వసనీయత దెబ్బతింటుంది. పేదవారికి అన్యాయం జరుగుతుంది. అందుకే సాంకేతిక నైపుణ్యాన్ని జోడించి ఇళ్లు అనర్హులకు చెందకూడదని ప్రత్యేకంగా యాప్ అందుబాటులోకి తెచ్చామని రేవంత్ రెడ్డి వివరించారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తామని.. అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కింద ఇండ్ల కేటాయింపు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్... ఈ క్రమంలో ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లను కేటాయిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. లబ్ధిదారులు తమకున్న స్థలాన్ని గరిష్టస్థాయిలో వినియోగించుకుని నిర్మించుకునేలా.. ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా

వివరాలు 2లో

## మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

- ప్రధాని మోదీ సమక్షంలో ప్రమాణ స్వీకారం
- డిప్యూటీలుగా షిండే, అజిత్ పవార్ ప్రమాణం




## హరీశ్‌రావును అరెస్టు చేయొద్దు

- మినహా తదుపరి దర్యాప్తు చేయొచ్చు
- విచారణకు వాయిదా




## నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు

- ప్రజలకు చట్టాలంటే భయం లేదు..
- ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించలేం
- ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి
- ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోంది
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన







## పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలి

- పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పిటిషన్..
- తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు

## ప్రభుత్వ పాలనను ప్రశ్నిస్తే జైలుకా..?

- ఎక్స్ వేదికగా కేటీఆర్ ఫైర్

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 5:** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు..! పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు..! చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు.. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు.. ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు.. ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు.. ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు.. చివరకు ప్రజలపై కూడా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హింసిస్తుందని కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసులు.. కేసులు.. కేసులు.. ఈ పేర్లతో అటు ప్రజలను, ఇటు ప్రతిపక్షాన్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాసులు మీకు కేసులు మాకు.. సూటుకేసులు మీకు.. అరెస్టులు మాకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి గార్లతోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం.. తక్షణం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చివరగా జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.







## ఇందిరమ్మ ఎమర్జెన్సీలా ఉంది రాష్ట్రం : కవిత

## తప్పులు చేస్తే ఉపేక్షించం

- యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుంది
- నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం
- జీపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బుర్రా
- 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగే అవకాశం



## 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ !



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 5:** ఈ నెల 9 వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం ప్రధాన ముఖద్వారం ముందు భాగంలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కె. చంద్రశేఖర్ రావు తో పాటు కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డిని, బండి సంజయ్ ని ఆహ్వానం అందించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 7, 8, 9 తేదీలు మూడు రోజుల పాటు సచివాలయ ప్రాంగణం, నెక్లెస్ రోడ్డు మార్గం, బుద్ధపూర్ణిమ ప్రాంతమంతా తెలంగాణ సంబురాలు జరుగుతాయని వివరించారు. ఈ మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న పండుగ తెలంగాణ ప్రజలది అని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి కేసీఆర్ ని, కిషన్ రెడ్డి ని, సంజయ్ ని కలిసి ప్రత్యేక ఆహ్వాన లేఖలను అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను ప్రొటోకాల్ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ఇందిరమ్మ ఎమర్జెన్సీలా ఉంది రాష్ట్రం : కవిత



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 5:** బీఆర్ఎస్ నేతల అరెస్టులపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది ప్రజా పాలన కాదు.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కవిత పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన మా పార్టీ సీనియర్ నేతలను తక్షణమే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీని కవిత డిమాండ్ చేశారు.

## తప్పులు చేస్తే ఉపేక్షించం

- యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుంది
- నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం
- జీపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బుర్రా
- 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగే అవకాశం



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 5:** యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుందని, కమిషన్?పై పూర్తి విశ్వాసాన్ని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తామని నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్?గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో కమిషన్ సభ్యులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీజీపీఎస్సీ అభ్యర్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేస్తామని, ఎడ్యుకేషన్?లో ఉన్న సమయంలో 60 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రతి పరీక్ష నిర్వహిస్తామని, పరీక్షలు ప్రశాంతంగా, విశ్వాసభరితంగా రాసేలా చర్యలు తీసుకుంటామని బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. అభ్యర్థులు, నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు మూడున్నర ఏళ్ల సర్వీస్?ను వదులుకుని టీజీపీఎస్సీ ఛైర్మన్?గా బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు లేకుండా పరీక్షలు రాయాలని, టీజీపీఎస్సీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా అంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కమిషన్?కు సమాచారం ఇచ్చేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్ కూడా కేటాయిస్తామని ప్రకటించారు. టీజీపీఎస్సీకి స్వయం ప్రతిపత్తి ఉందని, దీంతో ఎవరికీ భయపడకుండా పని చేస్తామని ఉద్ఘాటించారు. ఎవరూ తప్పులు చేసినా ఉపేక్షించమని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. విద్యాశాఖలో ఉండటం వల్ల ప్రశ్నల తయారీపై మంచి అవగాహన సాధించానని, పోటీ పరీక్షల్లో ఎలాంటి ప్రశ్నల్లో తప్పులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ పదవిలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తాను కూడా ప్రిపేర్ అయ్యే సమయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ కరెక్ట్?గా పనిచేయడంతోనే తనకు ఉద్యోగం వచ్చిందని గుర్తు చేసుకున్నారు.టీజీపీఎస్సీ ఛైర్మన్?గా బుర్రా వెంకటేశం 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగనున్నారు. ఐఏఎస్?కు బుర్రా వెంకటేశం స్వచ్ఛంద పదవీ విరమణను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాశాఖ, గవర్నర్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా, జేఎన్?టీయూహెచ్ వీసీగా బుర్రా వెంకటేశం రిలీవ్ అయ్యారు.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఇంటిని నిర్మించి చూపిస్తామని రేవంత్ వివరించారు. అచ్చం అలాగే కట్టాలని కాకుండా అవగాహన కోసం మాడల్ హౌజ్‌ను చూపిస్తామని చెప్పారు. మొదట ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్ల కేటాయింపు ఉంటుందని రేవంత్ స్పష్టం చేశారు. మొత్తంగా 4.50 లక్షల ఇండ్లకు ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులకు పరిపాలనా అనుమతులు ఇచ్చామని వెల్లడించారు. ఆదివాసీలు, ఆదివాసీ తండాలు (ఐటీడీఏ తండాలకు) జనాభా ప్రాతిపదికన ప్రత్యేకంగా పరిశీలించి అదనంగా కొన్ని వేల ఇండ్లను నిర్మిస్తామని సీఎం ప్రకటించారు. ఇప్పుడు కేటాయించిన ఇండ్లు కాకుండా ఆదివాసీలకు ప్రత్యేక కోటా ఇస్తామని చెప్పారు. గతంలో రుణాలు తీసుకుని ఇండ్లు కట్టుకున్న 7 వేల కుటుంబాల రుణాలను కూడా.. ప్రభుత్వం తీర్చి వారిని రుణ విముక్తులను చేస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. పెరిగిన ధరలు, పేదవాడి అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారికి ఇండ్లు కట్టుకోవడానికి అండగా నిలవాలని.. ఈ పథకం తీసుకొచ్చినట్టు సీఎం వివరించారు. అందుకే ప్రతి పేద వాడికి 5 లక్షలు ఇచ్చి ఇండ్లు కట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. ఈ పథకంలో పేదలకు వెసులుబాటు కల్పిస్తూ విధివిధానాలను నిర్ణయించామని సీఎం రేవంత్ చెప్పారు. అదనంగా ఒక గది కట్టుకుంటామంటే అందుకు వెసులుబాటు కల్పించామని వివరించారు. ఇదొక పండగ సందర్భమని.. ఇండ్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆత్మగౌరవంతో బతకాలన్నది ప్రతి ఒక్కరి కల అని.. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటిముందు వెలుగుల్లో పండగ చేసుకునే సందర్భమిదని అభిప్రాయపడ్డారు. కాగా తెలంగాణలో తొలిసారిగా అధికారంలో చేపట్టిన కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి కావొస్తోంది. గత ఏడాది డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాగా.. 9వ తేదీన కాంగ్రెస్ సర్కార్ పీఠమెక్కింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రధానంగా ఆరు గ్యారెంటీలను ప్రస్తావించింది. కాంగ్రెస్ ప్రకటించిన 'సిక్సర్' వర్కౌట్ కావటంతో తెలంగాణలో అధికారంలోకి వచ్చింది.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రధానంగా ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం కూడా ఆరు గ్యారెంటీల హామీలపైనే చేశారు. అంతేకాదు సచివాలయంలో తొలి కేబినెట్ భేటీ జరిగింది. ఇందులో కూడా ఆరు గ్యారెంటీల హామీల అమలుపైనే చర్చించారు. పథకాల అమలు కోసం ప్రజా పాలన అనే కార్యక్రమాన్ని చేపట్టింది. అన్ని గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది.

# మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

- ప్రధాని మోదీ సమక్షంలో ప్రమాణ స్వీకారం
- డిప్యూటీలుగా షిండే, అజిత్ పవార్ ప్రమాణం

**తొలి అక్షరం/ముంబై, డిసెంబర్ 5:** ముంబైలోని ఆజాద్ మైదానంలో గురువారం జరిగిన భారీ కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఫడ్నవీస్ కు ఇది మూడోసారి. ఆజాద్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా శివసేన చీఫ్ ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇతర మంత్రులు ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేస్తారనే ప్రశ్నకు బీజేపీ (%ఎయిజూ%) నేత సుధీర్ ముంగంటివార్ సమాధానమిస్తూ.. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందే కొత్త మంత్రివర్గం ఏర్పాటు అవుతుందన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహాయుతి కూటమిలోని పార్టీల మధ్య రెండు వారాల తీవ్ర చర్చల తర్వాత కొత్త ప్రభుత్వ ఏర్పాటు జరిగింది. ఇటీవలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షాలైన శివసేన, ఎన్సీపీలతో కలిసి బీజేపీ నేతృత్వంలోని మహాకూటమికి 230 సీట్లు సాధించింది. బీజేపీ ఒంటరిగా 132 సీట్లు గెలుచుకుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణ స్వీకారానికి పలువురు సినీ, రాజకీయ, వ్యాపార, క్రీడా రంగ ప్రముఖులు హాజరయ్యారు. వారిలో పలువురు కేంద్ర మంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బిహార్ సీఎం నితీశ్ కుమార్, పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నారు. అలాగే, బాలీవుడ్ నుంచి షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, సంజయ్ దత్, మాధురి దీక్షిత్, క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ వ్యాపారవేత్త కుమార మంగళం బిర్లా కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సకుటుంబ సపరివారంగా హాజరయ్యారు. అలాగే, ఈ కార్యక్రమానికి సుమారు 40 వేల మంది బీజేపీ మద్దతుదారులు, మతపెద్దలు హాజరయ్యారు.¯ ఒండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫడ్నవీస్ రెండోసారి 2014 నుంచి 2019 వరకు



బీజేపీ–శివసేన ప్రభుత్వానికి నాయకత్వం వహించారు. 2019 ఎన్నికల తరువాత, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన సిఎం పదవి కోసం బిజెపితో సంబంధాలు తెంచుకున్నప్పుడు, ఫడ్నవీస్ తిరిగి అజిత్ పవార్ మద్దతుతో సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఎన్సీపీ ఎమ్మెల్యేల నుంచి తగినంత మద్దతు పొందడంలో అజిత్ పవార్ విఫలం కావడంతో ఈ ప్రభుత్వం కేవలం 72 గంటలు మాత్రమే కొనసాగింది. అనంతరం, శివసేనలో చీలిక రావడంతో షిండే నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వంలో ఫడ్నవీస్ డిప్యూటీ సీఎం అయ్యారు.

## హరీశ్‌రావును అరెస్టు చేయొద్దు

- మినహా తదుపరి దర్యాప్తు చేయొచ్చు
- విచారణకు వాయిదా

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 5:** పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. అరెస్టు మినహా తదుపరి దర్యాప్తు చేపట్టవచ్చని స్పష్టం చేసింది. దర్యాప్తునకు సహకరించాలని హరీశ్‌రావుకు సూచించింది. హరీశ్‌పై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు జారీసింది. విచారణను వాయిదావేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న హరీశ్ రావును అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ సిద్దిపేట కాంగ్రెస్ ఇన్‌చార్జి చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో హరీశ్‌రావుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హైకోర్టులో హరీశ్‌రావు పిటిషన్ దాఖలు చేశారు. పంజాగుట్ట పీఎస్‌లో తనపై తప్పుడు కేసు నమోదు చేశారని అందులో పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు. నా



ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌పై ముందుకు వెళ్లకుండా స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. ఈనేపథ్యంలో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. చక్రధర్ తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందంటూ గతంలోనే హరీశ్‌రావుపై కేసు పెట్టారు. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారంటూ నిరుడు ఆగస్టు 29న తనకు ఆపిల్ కంపెనీ నుంచి మెయిల్ వచ్చిందని ఈ ఏడాది జూన్ 19న డీజీపీకి ఫిర్యాదు చేశారు. తర్వాత పోలీసులు పట్టించుకోవడం లేదని హైకోర్టును ఆశ్రయించారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, హరీశ్‌రావును ప్రతివాదులుగా చేర్చుతూ జూలై 16న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు విచారణకు స్వీకరించిన తర్వాత నవంబర్ 22న చక్రధర్ తన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. మళ్లీ ఇదే అంశంపై పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చక్రధర్‌కు హరీశ్‌పై అనుమానం ఉంటే రిట్ పిటిషన్‌ను ఎందుకు ఉపసంహరించుకున్నారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. హరీశ్‌రావు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ద్వంద్వ నీతిని వీడియో ఆధారాలతో సహా బయటపెట్టిన నేపథ్యంలోనే కక్షతో మంగళవారం కొత్తగా కేసు నమోదు చేయించారని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హరీశ్‌పై నాలుగు కేసులు నమోదయ్యాయి. రైతులకు ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తానని రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిపై ఒట్టేసి మాట తప్పారని హరీశ్‌రావు ఆగస్టు 22న యాదగిరిగుట్ట ఆలయంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. దీంతో ఆయనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. రెం డో కేసు ఈ ఏడాది అక్టోబర్ 4న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో నమోదైంది. మంత్రి కొండా సురేఖకు బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు నూ లుపోగు దండ వేయడంపై ఓ వ్యక్తి సోషల్ మీ డియాలో పోస్ట్ పెట్టాడు. నిందితుడి సోషల్ మీడియాలో హరీశ్ ఫొటో కనిపించిందనే సాకుతో కేసు నమోదు చేశారని బీఆర్ఎస్ నేతలు చెప్తున్నారు. మూడో కేసు ఈ ఏడాది అక్టోబర్ 25న బేగంబజార్‌లో నమోదైంది. హామీలను ఎగవేస్తున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డిని 'ఎగవేతల రేవంత్‌రెడ్డి' అని సంభోదించినందుకు హరీశ్‌పై కేసు నమోదు చేశారు. నాలుగో కేసు కరీంనగర్‌లో నవంబర్ 25న నమోదైంది. ఓ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డిని విమర్శించారన్న కారణంతో కేసు నమోదు చేశారు.

## నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు

- ప్రజలకు చట్టాలంటే భయం లేదు..
- ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించలేం
- ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి
- ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోంది
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, డిసెంబర్ 5:** రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలంటే ప్రజలకు భయం లేకుండా పోయిందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిత్యం ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. తానూ రోడ్డు ప్రమాద బాధితుడినే అని తెలిపారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రమంత్రి లోక్ సభలో సమాధానం ఇచ్చారు. దేశంలో ఏడాది కాలంలో 1.68 లక్షల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని... ఇందులో 60 శాతం మంది యువకులే ఉన్నట్లు తెలిపారు. మహారాష్ట్రలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో రోడ్డు ప్రమాదంలో తన కాలు విరిగినట్లు చెప్పారు. అందుకే ఈ అంశం తనకు చాలా ప్రత్యేకమైనదని అన్నారు. ప్రజాప్రతినిధులు, మీడియా, ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమా దాలు తగ్గించడం సాధ్యం కాదన్నారు. జరిమానాలు ఎంత పెంచినా ప్రజలు నిబంధనలు పాటించడం లేదని వాపోయారు. రోడ్ ఇంజినీరింగ్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్, సమర్థవంతంగా చట్టాల అమలు, ప్రజలకు అవగాహన... ఈ నాలుగు ముఖ్యమైన అంశాలన్నారు. చాలామంది రెడ్ సిగ్నల్ పడితే ఆగరు... హెల్మెట్ పెట్టుకోరని వాపోయారు. నిన్న తన కళ్లముందే ఓ కారు రెడ్ సిగ్నల్‌ను క్రాస్ చేసిందన్నారు.

## పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలి

- పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పిటిషన్..
- తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 5:** తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. పాఠశాల్లలో తప్పనిసరిగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించింది. భోజనం వికటించిన విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలకు సంబంధించిన నివేదిక సమర్పించాలంటూ విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. కేసు విచారణ సందర్భంగా భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలు ఏర్పాటు చేసిందని ధర్మాసనానికి ఏఏజీ వివరణ ఇచ్చారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేశామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే డబ్బులను 40శాతం పెంచినట్లు తెలిపారు. పిటిషర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ప్రధానమంతి పోషణ్ పథకం కింద గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఉండాల్సి ఉందని.. కమిటీల పర్యవేక్షణ సరిగా లేపకపోవడం వల్లే భోజనం వికటించే ఘటనలు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. కమిటీలు సరిగా పనిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనికి ఏఏజీ కమిటీ అన్ని బాగానే పని చేస్తున్నాయని బదులివ్వగా.. హైకోర్టు వివరాలను నమోదు చేసుకున్నది.



# మానవసేవే మాధవసేవ

**● లయన్స్ ఎఫ్‌డబ్ల్యూసి జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ వెల్లూరి శారద జన్మదిన సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేత ● ముఖ్యఅతిథిగా పాస్ట్ డిస్టిక్ గవర్నర్ శ్రీ తమ్మెర లక్ష్మీనరసింహారావు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 05:** మానవసేవే మాధవసేవ అని పాస్ట్ డిస్టిక్ గవర్నర్ శ్రీ తమ్మెర లక్ష్మీనరసింహారావు అన్నారు.లయన్స్ ఎఫ్ డబ్ల్యూ సి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ వెల్లూరి శారద జన్మదిన సందర్భంగా టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన అమ్మాపురం జడ్పిహెచ్ఎస్ పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల లో గురువారం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు ఎగ్జామ్ మెటీరియల్ మరియు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాస్ట్ డిస్టిక్ గవర్నర్ శ్రీ తమ్మెర లక్ష్మీనరసింహారావు పాల్గొని ఆయన మాట్లాడుతూ..అవసరార్థులకు అన్నార్తులకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ ల ముఖ్య ఉద్దేశమని దానిలో భాగంగా అమ్మాపురం పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ %ే% ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ అందజేశామని, జన్మనిచ్చిన గడ్డకు పాఠశాలలో ఓనమాలు నేర్పిన పాఠశాలకు సహాయం చేయడం చాలా సంతృప్తి ఇస్తుందని అన్నారు.విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థితిలో ఉండాలని అన్నారు .ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ శారద మేడం జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ, టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతిలో ఉత్తమ ఫలితాల సాధన కోసం టీచర్స్ క్లబ్ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ అందజేస్తుందని, విద్యార్థులు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లయన్స్ ఎఫ్ డబ్ల్యూ సి జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ వేలూరి శారద మాట్లాడుతూ.. తన జన్మదిన వేడుకలు టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అమ్మాపురం పాఠశాలలో విద్యార్థుల పట్ల జరుపుకోవడం తనకెంతో సంతోషంగా ఉందని, పదో తరగతి విద్యార్థులకు ఉత్తమ ఫలితాల సాధన కోసం విలువైన సలహాలు సూచనలు అందించి, విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు %ే% గురువులకు మంచి పేరు



తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. పదో తరగతి విద్యార్థులకు టీచర్స్ క్లబ్ వారు స్టడీ మెటీరియల్ ఇవ్వడం అభినందనీయమని, టీచర్స్ క్లబ్ వారు మొదటగా మా పాఠశాలను ఎంచుకోవడం చాలా సంతోషంగా ఉందని, టీచర్స్ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.జోన్ చైర్పర్సన్ రేగురి శ్రీదేవి, జిల్లా లయన్ లీడర్ తమ్మెర వీరభద్రరావు , క్లబ్ కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్, క్లబ్ కోశాధికారి ఎద్దు వెంకన్న, క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ పోరెడ్డి వినోద్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి యాకూబ్ రెడ్డి , మరియు టీచర్స్ క్లబ్ ప్రతినిధులు తోట రమేష్ కొత్తగట్టు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## మౌంట్ ఫోర్ట్ స్కూల్లో అవార్డ్స్ డే






**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో,డిసెంబర్ 5:** స్థానిక గుట్టల బజార్లోని మౌంట్ ఫోర్ట్ హైస్కూల్లో అవార్డుల ప్రధానోత్సవం జరిగినది. మౌంట్ ఫోర్ట్ పాఠశాలల అసిస్టెంట్ జనరల్ బ్రదర్ వర్గీస్ (రోమ్), ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్, బ్రదర్ థామస్, బ్రదర్ జోష్, పిల్లలు స్పోర్ట్స్ లలో మరియు భరతనాట్యంలో సాధించిన బహుమతులను ప్రధానం చేశారు . అదే విధంగా విద్యార్థుల యొక్క సృజనాత్మకతను ఏ విధంగా అలవర్చుకొని చదువులో మంచి మార్కులు సాధించే విధంగా విద్యార్థులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో షాద్ నగర్‌లో బస్తీ దవఖాన ప్రారంభం

**- షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్05:** షాద్ నగర్ లో బస్తి దవఖాన అనుమతి అయినందువలన, శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవ తీసుకొని, ఓల్డ్ మార్కెట్ లో ఉన్న అగ్రికల్చరల్ ఓల్డ్ ఆఫీసును, బస్తి దవఖానాకు ఇవ్వడం జరిగింది. ఇట్టి బస్తి దవఖాన త్వరలో పేద ప్రజల ప్రజారోగ్యంకి ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.శాసనసభ్యులు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వెంటనే ఒక నెల నుంచి రెండు నెలలో అన్ని హంగులతో నూతనీకరించి పేద ప్రజలకు వైద్యం అందించే విధంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రంగారెడ్డి జిల్లాకి ఆదేశాలు ఇచ్చారు. తదుపరి జిల్లా ఆఫీసర్లు ఓల్డ్ మార్కెట్ యార్డ్ లోని బస్తి దవఖాన కు ఇచ్చిన బిల్డింగ్ ను పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో పి.ఓ అర్బన్ హెల్త్ డాక్టర్ వినోద్ గారు, మెటర్నల్ మరియు చైల్డ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పూనమ్ మేడం, డిపిఓ - ఎన్ హెచ్ఎం అక్రమ్, షాద్ నగర్ హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా పొన్నం శ్రీకాంత్

**తొలి అక్షరం/నరసింహులపేట డిసెంబర్ 5:** ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో అధికారికంగా నర్సింహులపేట మండల అధ్యక్షుడిగా పోన్నం శ్రీకాంత్ విజయం సాధించాడు. బుధవారం వెలువడిన ఫలితాలలో నర్సింహులపేట మండలంలోని కష్టపడిన కార్యకర్తలకు వివిధ పదవులు దక్కాయి. శ్రీకాంత్ గత 15 సంవత్సరాలుగా పార్టీ నిర్మాణంలో కృషి చేస్తూ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ గెలుపులో భాగస్వామ్యం అయ్యారు. యువత ఆలోచించి నిర్ణయం తీసుకున్నందుకు అందరికీ శ్రీకాంత్ గురువారం ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాంత్ తో పాటుగా ఉపాధ్యక్షులుగా కౌసల్య దేవి పల్లి గ్రామానికి చెందిన ఓరు ఓరుగంటి శ్రీకాంత్ బొజ్జన్నపేట గ్రామానికి చెందిన ముఖేష్ ప్రధాన కార్యదర్శిగా పడమటి గూడెం గ్రామానికి చెందిన కొమ్ములవంచ గ్రామానికి చెందిన ఉపేందర్ గౌడ్ సహాయ కార్యదర్శిగా నిమ్మల శ్రీను ఎన్నికల్లో అధికారికంగా గెలిచారు. మండలంలోని ఒక నామినేటెడ్ పోస్టులు త్వరలోనే భర్తీ చేస్తామని శ్రీకాంత్ అన్నారు. ఎన్నిక కోసం కష్టపడిన యూత్ కాంగ్రెస్ నేతలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.



## వృద్ధులకు పండ్లు, బ్రేడ్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న సేను రాజేష్

**● మానవసేవే... మాధవసేవ ● అంతర్జాతీయ సేవకుల దినోత్సవ సందర్భంగా వృద్ధులకు పండ్లు,బ్రేడ్స్ ప్యాకెట్ పంపిణి ● త్వరలో స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేస్తా ● సామాజిక విద్యావేత్త సేను రాజేష్**




**తొలి అక్షరం/దంతాలపల్లి, డిసెంబర్ 05:** మానవసేవే... మాధవ సేవగా భావించి తనకున్న దాంట్లో తోచిన సహాయం చేస్తూ పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త సేను రాజేష్ అన్నారు. గురువారం మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో ఉన్న అమ్మ ఒడి అనాథ శరణాలయంలో అంతర్జాతీయ సేవకుల దినోత్సవం సందర్భంగా అనాథ వృద్ధులకు పండ్లు, బ్రేడ్స్ ప్యాకెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నానని రాబోవు రోజుల్లో ఓ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి రెట్టింపు ఉత్సాహంతో సేవా కార్యక్రమాలు చేపడతానని అన్నారు. కార్యక్రమంలో మార్త శ్రీనివాస్,చిల్ల నిరంజన్,కారుపోతుల రాములు,ఊడుగుల ఐలయ్య,అనపర్తి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మట్టి నమూనాలు సేకరించే విధానంపై అవగాహన



**తొలి అక్షరం/దంతాలపల్లి, డిసెంబర్ 05:** గురువారం రోజు ప్రపంచ మృత్తిక దినోత్సవం కార్యక్రమాన్ని మండలం లోని గున్నేపల్లి బొడ్లాడా పెద్ద ముప్పారం గ్రామాలలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రైతులకు నేల ఆవశ్యకత మరియు నిస్సారం అవుతున్న నేలను రక్షించుకోవడం కోసం పాటించవలసిన జాగ్రత్తల పై అవగాహన కలిగించడం జరిగినది.ముఖ్యంగా వ్యవసాయం పై ఆధారపడ్డ భారత దేశంలో మృత్తికను కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులతోపాటు మనందరి మీద ఉంది అని తెలియజేయడం జరిగినది. వ్యవసాయంలో విచ్చలవిడిగా ఎరువులను, క్రిమిసంహారక మందులను వాడడం వలన భూసారం నశించి భూమిలోని జీవసమతుల్యత, సేంద్రీయ కర్బన శాతం మరియు భూమిలో గల సారం తగ్గి,చౌడు భూమి గా మారిపోతుంది,దీనివలన భవిష్యత్ తరాలకు నేల వ్యవసాయానికి పనికి రాకుండా నిస్సారంగా మారిపోతుంది. కావున రైతులందరూ మట్టి పరీక్షలు చేపించుకొని భూమిలో ఉన్న పోషకాల అంచనాల ఆధారంగా ఎరువుల వినియోగం చేయాలని తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి మట్టి నమూనాలు సేకరించే విధానంపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వాహిని , వ్యవసాయ విస్తరణ అధికారులు దీక్షిత్ కుమార్ శిరీష,ఉదయ్ కిరణ్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీగా నియమితులైన కొందుర్గు మండల యువ నాయకుడు నరేందర్



**తొలి అక్షరం/కొందుర్గ్, డిసెంబర్ 05:** రంగారెడ్డి జిల్లా,కొందుర్గ్ మండలం నికి చెందిన నరేందర్ గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు యూత్ కాంగ్రెస్ పార్టీలో పనిచేసినందుకు అతనికి ప్రతిఫలం దక్కింది.యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీగా నియమితులైన నరేందర్.ఈ సందర్భంగా తన గెలుపు పనిచేసిన యువకులందరికీ సహకరించిన నాయకులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని పార్టీ మరింత బలపడేలా కృషిచేస్తానని యువతకు అండగా ఉంటాననీ తన మాటల్లో తెలిపారు.

## ప్రపంచ మృతిక [నేల, భూమి] దినోత్సవం

**● మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న**



**తొలి అక్షరం/కేసముద్రం, డిసెంబర్ 05:** నేల కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన, స్థిరమైన సజీవ వనరుగా అందించడం మన బాధ్యత.నేల కలుషితం కాకుండా సహజ సూక్ష్మజీవుల పరిరక్షణ కోసం, నేల జీవ శక్తిని కొనసాగించాలి. విపరీతమైన రసాయన ఎరువులు, పురుగు మందులు, ఇతర రసాయన ఉత్పాదకాల వాడకంతో నేల స్వభావమే మారిపోతోంది, తద్వారా, నేల కాలుష్యం, నీరు కాలుష్యం, గాలి కాలుష్యం వాతావరణ కాలుష్యం అవుతుంది.తెలంగాణలో 22 రకాల నేలలు ఉన్నాయన్నారు. నల్ల, ఎర్ర, ఇసుక నేలల్లోనే అనేక రకాలు ఉన్నాయన్నారు. నీటి నిలువ సామర్థ్యం, పోషకాల లభ్యత నేల స్వభావం బట్టి ఉంటుందన్నారు. మన మండలంలో అక్కడక్కడా చౌడు భూములు ఉన్నాయని వాటిని కూడా, సేంద్రియ సాగుపద్ధతులైన, పశువుల పెంట, వాడకం మరియు జీలుగా జనము, పచ్చి రొట్టె ఎరువులు వర్మీ కంపోస్ట్, చెరువు మట్టిని విరివిగా వాడి సాగులోకి తీసుకురావచ్చని మండల అధికారి బి వెంకన్న తెలిపారు. మన నేలల్లో సేంద్రియ కర్బనం తక్కువగా ఉందన్నారు. దీనిని సరిచేయడానికి పచ్చిరొట్ట ( జీలుగ, జానుము మరియు పిల్లి పెసర) ఎరువులు వాడాలన్నారు. మన నేలల్లో సూక్ష్మపోషకాల లోపాలు కూడా ఉన్నాయన్నారు.వేసవి కాలంలో భూమిని వాలుకు అడ్డంగా దున్నుకోవడం వలన భూమి కోతకు గురి కాకుండా ఉంటుంది మరియు సారవంత మైన కర్బనా పదర్థాలు కొట్టుక పోకుండా ఉంతుంది.నత్రజని వాడకాన్ని సగానికి తగ్గించవచ్చాన్నారు. దీని వలన ఖర్చు తగ్గడమేకాక నేలను పరిరక్షించవచ్చని అన్నారు. ఒక ఇంచు నేల ఏర్పడడానికి వందల సంవత్సరాలు పడుతుందన్నారు. 60 శాతం బోరుబావులు చాలా లోతునుండి నీళ్ళు తోడడం వల్ల లవణాలు పైకి వచ్చి నేలపై పొరగా ఏర్పడి దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. నేలపై మంచి మార్పు అయినా, చెడ్డ మార్పు అయినా చాలా నెమ్మదిగా వస్తుందన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి నేలను అందించాల్సిన బాధ్యత మన రైతు సోదరుల మీద, మన అందిరి మీదే ఉందన్నారు.

## ఏడాది పాలనలో కాంగ్రెస్ సాధించి ఏముంది

**● బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిషిధర్ రెడ్డి**



**తొలి అక్షరం/గణపురం:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ఏం సాధించింది అని విజయోత్సవాలు చేస్తుందో ప్రజలకు చెప్పాలని బిజెపి పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలకు పేరుతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్కటి నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడాన్ని నిరసిస్తూ గురువారం బిజెపి సభ్యత నమోదు మండల కన్వీనర్ నవీన్ రావు, బిజెపి అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో గణపురం మండల కేంద్రం నుండి భూపాలపల్లి వరకు బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ దృష్టిలో పిల్లలకు పురుగులన్నం పెట్టడం విజయం, వారి చావులు ఉత్సవం, యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం విజయం, వారికి సంకెళ్లేయడం ఉత్సవం, రైతులను మోసం చేయడం విజయం, వారికి ఉరితాళ్లేయడం ఉత్సవం, ఆడబిడ్డలకు ఆగం చేయడం విజయం, వారి కన్నీళ్లు ఉత్సవం, ఇండ్లు ఇస్తమని మోసం చేయడం విజయం, ఉన్న ఇండ్లు కూల్చడం ఉత్సవం, రుణమాఫీ చేస్తమని మాట తప్పడం విజయం, అప్పులకు నోటీసులివ్వడం ఉత్సవం అమలు అసాధ్యమని తెలిసినా మోసపూరిత హామీలను ఇచ్చి వాటి ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఎలా మోసం చేస్తుందో ప్రజలకు అర్థమవుతోంది. తాము అమలు చేయలేమని తెలిసినా ఎన్నికలలో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అవి అయిపోగానే మరో ఎన్నికల్లోనూ అవే హామీలతో గారడీలు చేస్తూ ప్రజలను నిట్టనిలువునా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది ప్రజలకు అర్థం కావడంతో వారి ముందు దోషుల్లా నిలబడుతున్నారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఎన్నికల్లో అమలు కాని హామీలనిచ్చి రాష్ట్రాల ప్రగతి పథాన్ని దివాళా దీశారు. ఇది ఆయా రాష్ట్రాల ప్రజలను దారుణంగా మోసం చేయడమే. ఇలాంటి నైతికత లేని రాజకీయాలకు పేదలు, యువత, రైతులు, మహిళలు మొదలైన వారు బాధితులవుతున్నారు. ఈ వర్గాలకు అందాల్సిన ప్రయోజనాలను తిరస్కరించడంతో పాటుగా అమల్లో ఉన్న పథకాల ద్వారా అందాల్సిన లబ్ధిని అందించకుండా వాటిని కూడా నిర్వీర్యం చేశారు. ఆడబిడ్డలకు అధికారంలోకి రాంగానే కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారమని చెప్పి తెలంగాణ ఆడబిడ్డలను మోసం చేశారని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగపురి రాజమౌళి గౌడ్, కన్నాం యుగంధర్, రాష్ట్ర ఎస్సీ మేర్చ నాయకుడు బట్టు రవి, సభ్యత్వ జిల్లా ప్రముఖ జన్నె మొగిలి, సహ ప్రముఖ దొంగల రాజేందర్, బీజేవైఎం రాష్ట్ర కళాశాల విభాగం మంద మహేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గలిఫ్, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు నాగరాజు, మండలం ప్రధాన కార్యదర్శులు దుగ్గిశెట్టి పున్నం చందర్, మాదాసు మొగిలి, మండల నాయకులు మాదాసు మొగిలి, భూక్య హరిలాల్, మనోహర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అక్రమ అరెస్ట్

- మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, నాయకుడు రాకేష్ రెడ్డి అక్రమ అరెస్ట్
- అక్రమ అరెస్టులకు భయపడేదే లేదు
- అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం
- ఉమ్మడి పాలమూర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్05:** పేరుకే ప్రజాపాలనని చెప్పుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేతకాక బీఆర్ఎస్ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలపై, దౌర్జన్యంగా కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వం పెట్టే కేసులకు అదిరింది బెదిరేది లేదని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. పోలీసుల ఉద్యోగ కర్తవ్యం నిర్వహణకు ఆటంకం కలిగిస్తున్నాడని బీఆర్ఎస్ నాయకుడు పాడి కౌశిక్ రెడ్డి పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీష్ రావు పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లగా పోలీసులు హరీష్ రావును అక్రమంగా నిర్బంధం చేశారు. ఉద్యమ పార్టీగా గుర్తింపు పొందిన బీఆర్ఎస్ పార్టీ ఇలాంటి అక్రమాలను ఎన్నోసార్లు ఎదుర్కొందని, ఇలాంటివి మాకేం కొత్త కాదని, ఉద్యమ సమయంలోనే ఎన్నో ఆటుపోట్లకు గురయ్యామని అప్పుడే బెదరనిది ఇప్పుడేం బెదురుతామని నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు.

# జిల్లాలో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదు

- రెండు లక్షల రూపాయల్లోపు పూర్తి అనే ప్రభుత్వ ప్రకటన మోస పూరితం
- రైతు రుణమాఫీ పై నేటి నుంచి రైతు పోరు బాట
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 5:** జిల్లాలో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రక్రియ పూర్తయినట్లు గా ప్రకటన చేయటం రైతులను మభ్య పెట్టేందుకు అని అన్నారు, ఖమ్మం డిసిసిబి పరిధిలో 80 వేల మందికి పైగా రైతుల రుణమాఫీ చేయకుండా పూర్తి ఎలా అవుతుంది అని అన్నారు, నవంబర్ 30 రైతు విజయోత్సవ సభ లో విడుదల చేసిన మూడు వేల కోట్ల రూపాయల్లో ఒక్క రూపాయి కూడా ఇంకా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయలేదు అన్నారు. వ్యవసాయ అధికారులు, బ్యాంకు అధికారులు కనీసం నాలుగు విడతల రుణమాఫీ జాబితాల్లో పేర్ల వివరాలు కూడా రైతులకు చెప్పే పరిస్థితి లేదని అన్నారు.ఆధార్ కార్డ్, బ్యాంకు ఎకౌంటు అనుసంధానం లో జరిగిన తప్పులు, ఇంటి పేర్లు, రైతుల పేర్లు, ఆధార్ కార్డు లో ఉన్న పేరు సరిపోల్చలేదని, టెక్నికల్ సమస్యల పేరుతో వేలాదిమంది రైతులకు రుణమాఫీ చేయలేదు అన్నారు, బ్యాంకులో రుణం పొందినప్పుడు పట్టాదార్ పాస్ పుస్తకం కలిగి ప్రస్తుతం పట్టాదారు పాస్ పుస్తకం లేని రైతులకు రుణమాఫీ చేయలేదని అన్నారు. రైతు మరణించి ఉంటే అలాంటి వారికి కూడా రుణమాఫీ వర్తించలేదని అన్నారు. రుణమాఫీలో సమస్యలకు బ్యాంకు అధికారులు, వ్యవసాయ అధికారుల తప్పిదం గా ప్రభుత్వం వారిపై మోపి సమస్య నుంచి తప్పుకోవాలని చూస్తుందని అన్నారు.ప్రభుత్వం వెంటనే రుణమాఫీ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు, రుణమాఫీ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నుంచి జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో రైతు సర్వే, ఆందోళన వారం రోజులు పాటు కొనసాగిస్తాం అన్నారు. రైతులనుంచి వివరాలు సేకరణ పూర్తి చేసి పోరాటం నిర్వహించాలని సమావేశం తీర్మానించింది, రైతులు పోరాటంలో స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి రమేష్, వాసిరెడ్డి ప్రసాద్, సహాయ కార్యదర్శులు చింత నిప్పు చలపతిరావు, ఎస్ కె మీరా,బిక్కసాని గంగాధర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిని సమగ్ర సర్వే చేయించాలి

- సిపిఎం నైనాల గ్రామ శాఖ డిమాండ్..

**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 5:** నెల్లికుదురు మండలం నైనాల గ్రామంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిని సర్వే చేయాలని సిపిఎం గ్రామ శాఖ డిమాండ్ చేసింది. గురువారం మండలంలోని నైనాల గ్రామ సిపిఎం శాఖ సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా మండల కమిటీ సభ్యులు బాణాల యాకన్న పాల్గొని మాట్లాడుతూ 1998- 1999 సంవత్సరంలో నై నాల గ్రామపంచాయతీ లో ఇంటి స్థలం కోసంతెలుగుదేశం ప్రభుత్వం కొనుగోలు చేసిన సర్వే నెంబర్ 610-611 లో గల3 ఎకరాల 15 గుంటలు కొనుగోలు చేయడం జరిగిందిని, ఇట్టి స్థలమును గతంలో ఇంటి స్థలం లేని వారికి పట్టాలిచ్చిపంపిణీ చేశారని, కానీ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ అవసరాల కోసం ఇళ్ల స్థలాలు నర్సరీ ప్రకృతి వనం పల్లె ద ఖానా కేటాయించగా మిగిలిన అందాజ 35 గుంటల అన్యాక్రాంత మైందన్నారు. ఈ ప్రభుత్వ భూమిని తక్షణమే సర్వే చేయించి ఇంటి స్థలము లేని నిరుపేదల కేటాయించి ఇందిరమ్మ గృహ జ్యోతి ద్వారా గృహ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పెర్మాండ్ల బాబుగౌడ్ ,తోటనర్సయ్య , వెంకన్న ,రామ రాజు సమ్మయ్య పెరుమాండ్ల పుల్లయ్య ఎల్ఐసి వెంకన్న తోట శీను,దండంపల్లి కొమురయ్య, చెడుపాక వెంకన్న ఇతరులు పాల్గొన్నారు.



# కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుక





**తొలి అక్షరం/కేసముద్రం డిసెంబర్ 5:** మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్ అప్పాల పేతురు అధ్యక్షతన ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలు సిలోయమ్ ప్రార్థన మందిరంలో ఈరోజు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు గిఫ్ట్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీస్ దైవజనురాలు ప్రీతా జడ్సన్ మరియు మాహబుబాబాద్ శాసనసభ సభ్యులు భూక్య మురళి నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రీతా జడ్సన్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఇజ్రాయిల్ దేశంలోని బెత్లహేములో కన్య మరియ గర్భము ద్వారా ఈ లోకంలో పుట్టడమే ప్రపంచమంతట క్రిస్మస్ వేడుకగా జరుపుకుంటున్నారు. లోకమంతటని సమానంగా ప్రేమిస్తున్నాడు కనుకనే భూమధ్య పురంలో జన్మించాడు అని అన్నారు.అనంతరం మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రభువు కృప వలన అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ, మండల ప్రజలందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి, అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు కుల మత బేధం లేకుండా అందరికీ అందేలా చూసుకుంటానని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల పక్షం ఉండేది అని అన్నారు. ఎం.ఎల్.ఏ. డాక్టర్ భూక్య మురళీ నాయక్, డాక్టర్ ప్రీతా జడ్సన్ క్రిస్మస్ కేక్ కట్ చేశారు.జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ పిల్లి కుమారస్వామి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు అందరికీ శాలువాతో సత్కరించారు ఈ వేడుకలో కేసముద్రం ఎస్ .ఐ. మురళీ ధర్ రాజ్, కేసముద్రం ఏ.యం.సి చైర్మన్ గంటా సంజీవరెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆయుబ్, వసంతరావు, యాదగిరి, డి.సి.సి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, బండారి వెంకన్న, పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో కేసముద్రం పాస్టర్స్ ఎలుక ప్రభు జీవన్, మునిగే జోసెఫ్ సురేష్,జల్లె ఇశ్రాయేలు, కాతా ఫిలిప్, కొండబోయిన రూబేన్ పాల్,వల్లాల కాశ్మీనాథ్,పిల్లి సారంగపాణి,కాలెపాక మహేందర్, తదితరులు పాల్గొన్నారు.ఈ వేడుకలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వచ్చిన వారికందరికీ ఫెలోషిప్ బాధ్యులు ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

# ఉపాధ్యాయులపై భౌతిక దాడులు హేమనీయ చర్య..!!

- టిపిటీఎఫ్ ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్..



**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 05:** తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాలలో లిఉపాధ్యాయులపై భౌతిక దాడులు చేయడం హేమనియ చర్య అని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నమని టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం టి పి టి ఎఫ్ నెల్లికుదురు మండల శాఖ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ఎం పీ యుపిఎస్ నరసింహుల గూడెం, మండలంలోని ఇతర పాఠశాలలో ఇటీవల వేరు వేరు ప్రాంతాలలో ఉపాధ్యాయులపై జరిగిన దాడులను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ సొంత పిల్లల కంటే ఎక్కువగా శ్రద్ధ తీసుకొని తమ విద్యార్థులకు క్రమశిక్షణను అలవర్చాలని ప్రయత్నిస్తుంటే దాన్ని నెపంగా తీసుకొని ఉపాధ్యాయులపై విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధీకులు వారిని లక్ష్యంగా చేసుకొని భౌతిక దాడులకు దిగడం సరి కాదని, ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని విద్యార్థుల విపరీత ప్రవర్తన కు కారణాలను అన్వేషించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. అలాగే మహబూబ్ నగర్ జిల్లా బాదేపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని మందలించాడనే నెపంతో వ్యాయామ ఉపాధ్యాయుడు వడన్న పై సదరు విద్యార్థి తండ్రి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ జిల్లా రాయచోడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు యాజస్ అహ్మద్ పై విద్యార్థులు బయటి వ్యక్తులు దాడి, చేయడాన్ని ఖండిస్తున్నామని మరణించిన ఉపాధ్యాయుడికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునారావృత్తం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని లేని యెడల విద్యార్థులను చక్కదిద్దే చొరవకు ఉపాధ్యాయులు పూను కోవడానికి జంకే పరిస్థితి నెలకొన్నదని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుకన్య, హరినాథ్,శ్రీనివాస్, , మమత, వీరేందర్ పాల్గొన్నారు.

# 12న చలో అసెంబ్లీ ముట్టడి జయప్రదం చేయండి

- జిఎంపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్

**తొలిఅక్షరం/డిసెంబర్ 5,(నర్సంపేట్):** పట్టణ కేంద్రంలోనీ ప్రజా సంఘాల భవనంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం(జి.ఎం.పి.ఎస్) జిల్లా అధ్యక్షుడు నగరబోయిన సారంగం అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్లకురుమల అకౌంట్లోకి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఎద్దేవా చేశారు, ఎన్నికల సందర్భంలో గొల్లకురుమల ఓట్లను ఉపయోగించుకోవడం కోసమేనా మీ హామీ అని మండిపడ్డారు,రాష్ట్రంలో, జిల్లాలో గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేస్తదనే ఆశతో డిడిలు కట్టి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీడీలు కట్టిన వారికి గొర్రెల పంపిణీ లో భాగంగా లబ్ధిదారుల అకౌంట్లోకి నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే డీడీలను వాపస్ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వం అని అసాహనం వ్యక్తిత్వం చేశారు, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి సొసైటీకి మూగజీవాల మేత కోసం 10ఎకరాలభూమినికేటాయించాలని,ప్రమాదవశాత్తు చనిపోయిన గొల్లకురుమలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 12న నిర్వహించే చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి గొల్ల కురుమలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు,ఈ సమావేశంలో జిల్లా గౌరవఅధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా ఉపాధ్యక్షులు మైల రాజు, జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి, కంచ ఐలయ్య,రాజులపాటి సూరయ్య, జక్క వెంకన్న,కుండే రాజ్ కుమార్,తోట రామ్మూర్తి,గట్ల నరసింహారావు,కుక్కల రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడమేనా ప్రజా పాలన

- కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి



**తొలి అక్షరం/గణపురం:** ప్రభుత్వ అసమర్ధత విధానాలను ప్రశ్నించే వాళ్ళను అరెస్ట్ చేసి గొంతు నొక్కడమే ప్రజా పాలనా అని కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసనగా వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు అదుపులోకి తీసుకొని,అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. ఉద్యమకారులక కేసుల కొత్తకాదని కాంగ్రెస నాయాకులను హెచ్చరిచారు బేషరుతుగా హరీష్ రావు, కౌశిక్ రెడ్డీ ని విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. లేని పక్షం లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# "వేం "ను కలిసిన జర్నలిస్టు "సంపత్"



**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 5:** ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని జర్నలిస్టు తదూరి సంపత్ మర్యాద పూర్వకంగా కలిశారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని సీతారామపురం గ్రామానికి చెందిన జర్నలిస్టు తాడూరి సంపత్ గురువారం హైదారాబాద్ లోని వేం నరేందర్ రెడ్డిని స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి జర్నలిస్టుల సమస్యలు, ఇండ్లు ఇండ్ల స్థలాలు వర్కింగ్ జర్నలిస్టు లందరికీ షరతులు లేకుండా అక్రిడేషన్ కార్డులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించినట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

# బిఆర్ఎస్ నాయకులు అరెస్ట్ సిగ్గుచేటు



**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 5:** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన మాజీ మంత్రిలు ప్రస్తుత ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్ రావు జగదీశ్ రెడ్డి మరియు బిఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి లను అక్రమంగా అరెస్టు చేయడం ఖండిస్తున్నాం ప్రజా పాలన అంటే ప్రశ్నించే గొంతుకలను అక్రమంగా అదుపులోకి తీసుకున్న వారిని వెంటనే విడుదల చేయాలని బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బండి రమేష్ డిమాండ్ చేస్తున్నారు ఇలాంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ప్రజా పోరాటాలను ఆపబోమని ప్రజల పక్షాన రైతుల పక్షాన నిరుద్యోగుల పక్షాన ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు

# అమ్మ మాట అంగన్వాడి బాట..

- ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్..
- అంగన్వాడీ పిల్లలకు యూనిఫాం పంపిణీ..

**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 5:** చిన్నపిల్లలకు అమ్మ మాట ఎలాగో అంగన్వాడి కేంద్రాలు భవిష్యత్తుకు బాటలుగా నిలుస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. గురువారంనెల్లికుదురు మండల కేంద్రం,ఎస్సీ కాలనీ లోని అంగన్వాడి కేంద్రం పిల్లలకు యూనిఫామ్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ మురళీ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు భోజనం, గుడ్డు, మురుకులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంతోపాటు పాలు, గుడ్డు అందించాలని,అంగన్ వాడి పిల్లల ఆరోగ్యం శుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కోడి చింతల రాజు, ఎంపీఓ పద్మ జిల్లా ఉపాధ్యక్షులు,గుగ్లోత్ బాలాజీ నాయక్ .మండల అధ్యక్షులు,గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ,సీనియర్ సత్యపాల్ రెడ్డి, నాయకులు,వెన్నాం క్రాంతి పులి వెంకన్న .ఆకుల కొమురేల్లి , అంగన్వాడికార్యకర్తలు,యువజన నాయకులు పాల్గొన్నారు.



# ప్రజల ఆంక్షలు నెర వేర్చడానికే''ప్రజాపాలన''

**● ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్...**




**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 05:** ప్రజల ఆంక్షలు నెరవేర్చడానికే "ప్రజాపాలన" జరుగుతుందనిమహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అన్నారు.గురు వారం ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా నెల్లికుదురు మండల కేంద్రంలో రైతు వేదికలో జరిగిన ప్రజా పాలన–ప్రజా విజయోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ, గడిచిన పదేళ్లలో మానుకోట ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని,గత వైఫల్యాలను సరిదిద్దుకుంటూ ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవటం జరుగు తుందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో చేసిన పనులను గమనిస్తే భవిష్యత్తులో ఎలాంటి ఆలోచనలతో ముందుకు వెళతామో నేటి ప్రజా పాలన విజయోత్సవాలలో ప్రజలు గమనిస్తున్నారన్నారు. మహబూబాబాద్ సమాజమే మా కుటుంబం అని భావించి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోపే 50 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు పూర్తి చేయడంపై నిరుద్యగా యువత హర్షం వ్యక్తం చేస్తూ న్నారని ప్రజా సంక్షేమంతో పాటు రైతు సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యంమని, ఇందిరమ్మ ఇళ్లలో ప్రక్రియ ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పక్షమ పథకాలు అమలు చేస్తున్నామని గృహజ్యోతి,మహాలక్ష్మి, ఉచిత గ్యాస్, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ,సన్న వడ్లకు 500బోనస్ మద్దతు ధర,ఒక్క సంవత్సర పాలనలోనే వేలాది ఉద్యోగాలు ఇచ్చామని, 22 శాతం ఉన్న నిరుద్యోగాన్ని 18 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇందిరమ్మ పాలనది గా వెల్లడించారు. అతి త్వరలో రేషన్ కార్డులు నూతన పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు అమలు చేస్తామని గత ప్రభుత్వం ప్రజా సమస్యలు విస్మరించిందని దుయ్యబట్టారు. ఆరున్నర లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి ప్రజలకు మాత్రం తెలంగాణ సంపన్న రాష్ట్రమంటూ అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కోడి చింతల రాజు, పద్మ, వ్యవసాయ అధికారి యాస్మిన్ డిసిసి ఉపాధ్యక్షులు గుగ్లోత్, బాలాజీ నాయక్ ,మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేశ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు, గొల్లపల్లి ప్రభాకర్ ,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి , తొర్రూరు ఏఎంసి డైరక్టర్ భాస్కర్ నాయక్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాస వెంకట్ రెడ్డి,పులి వెంకన్న వెన్నం క్రాంతి రెడ్డి ,జిలకర యాలద్రి మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘన విజయం సాధించేలా కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసిన అధ్యక్షుడు , ఎమ్మెల్యే

**● యూత్ కాంగ్రెస్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామన్న అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్5:** హనుమకొండ సుబేదారి క్యాంప్ కార్యాలయం నందు నిన్న వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఘన విజయం సాధించిన కేఆర్ దిలీప్ రాజ్ నేడు వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ కి శాలువా కప్పి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు.యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ మాట్లాడుతూ...వరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ అభ్యర్థిగా కేఆర్ దిలీప్ రాజ్ అను నన్ను ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ సైనికులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ అలాగే మా నాన్న గెలిచి నా సంవత్సర కాలంలోనే మళ్లీ నేను యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా గెలవడం నాకు చాలా సంతోషం అనిపిస్తుంది అన్నారు.అలాగే పార్టీ ఇచ్చిన విధివిధానాలను పాటిస్తూ యూత్ కాంగ్రెస్ రావాల్సిన పరుగులు తదితర అంశాలపై ఎల్లవేళలా వారికి అండగా ఉంటూ ప్రభుత్వానికి యూత్ కాంగ్రెస్ నాయకులు ఒక వారధిలా పనిచేస్తానన్నారు.అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ..వరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ అభ్యర్థిగా కేఆర్ దిలీప్ రాజ్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో ఇంతటి అందరికి ఆశీర్వాదంతో ఇంతటి ఘనవిజయం సాధించేలా కృషి చేసిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలియజేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో గత పదిహేళ్లలో జరగని అభివృద్ధి ఒక ఏడాది కాలంలో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసి అలాగే రైతు పండించిన వరి ధాన్యం కొనుగోలు చేసి ఎమ్మెస్పీ ధర ఇచ్చి అలాగే సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ మరియు మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, మహిళల కోసం వడ్డీరేని రుణాలు అలాగే మహిళా అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తూ ముందుకు సాగుతూ విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తూ నిరుద్యోగుల కోసం సుమారు 60 వేల ఉద్యోగ అవకాశాలు కలిపించిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక సంవత్సర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అందించారన్నారు.ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంచి చేసే ఆలోచనతో గొప్ప మనసుతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల్లోకి వచ్చారని అలాగే నేను కూడా దోచుకుని దాచుకునేందుకు రాలేదు ప్రజల సంక్షేమం కోసం గత ప్రజల్లో వర్ధన్నపేట నియోజకవర్గ దళిత బడుగు బలహీన వర్గాలు ప్రజలు అభివృద్ధికి నోచుకోలేదని ఆ గొప్ప ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా ప్రజలందరు ఆశీర్వదించి గెలిపించి పంపిస్తే వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నన్ను బిజెపి నాయకుడు పదేళ్లలో ఒకడు దోచుకున్నాడు ఇప్పుడు ఒక్కరు అ దాచుకునేందుకు వచ్చారు అని పిచ్చి కూతలు కుస్తున్నారు అన్నారు.ఖబర్దార్ బిడ్డ నేను ప్రజాసేవ చేసేందుకే ప్రజల్లోకి వచ్చాను అంతేకానీ మీలాగా ప్రజలను గాలికి వదిలేసి స్వార్థ రాజకీయాల కోసం బలి చేసే లాంటి నాయకుని కాదు తస్మాత్ జాగ్రత్త మాటలు మాట్లాడే ముందు ఒకసారి పునరు ఆలోచించుకొని మాట్లాడాలని నాది దళిత నియోజకవర్గం అని గౌరవ ముఖ్యమంత్రి గారితో కొట్లాడి నియోజకవర్గానికి 3500 కాకుండా 5వేల ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నా నియోజకవర్గాన్ని గత పది ఏళ్లలో అభివృద్ధికి నోచుకోలేదని అన్ని శాఖల నుంచి ఎక్కవ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడి హత్యను ఖండించిన టిపిటిఎఫ్ మండల శాఖ

**● విద్యార్థుల ప్రవర్తన బాధాకరం, దురదృష్టకరం**



**తొలి అక్షరం/కేసముద్రం డిసెంబర్ 05:** విద్యార్థుల తీరును నిరసించిన మహబూబాబాద్ జిల్లా టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రామ్ నరసయ్య, కేసముద్రం మండల టి పి టి ఎఫ్ అధ్యక్షులు గుండు సురేందర్.తమకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయుడి మరణానికి ఆ విద్యార్థులే కారణం అవడం ఉపాధ్యాయ లోకాన్ని దిగ్భ్రాంతికి లోను చేసిందని టి పి టి ఎఫ్ మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రామ నరసయ్య అన్నారు .గురువారం కేసముద్రం విలేజ్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడి మృతికి సంతాపాన్ని, విద్యార్థుల తీరుకు నిరసనను టి పి టి ఎఫ్ కేసముద్రం మండల శాఖ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాద్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నరసయ్య మాట్లాడుతూఆంధ్ర రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా రాయచోటి కి చెందిన ఏజాషు అహ్మద్ అనే సైన్సు ఉపాధ్యాయుడు కొత్తపల్లి ఉర్దూ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారని ,బుధవారం రోజున తను పాఠాలు బోధిస్తున్న తరగతి గదికి పక్కనే ఉన్న తొమ్మిదో తరగతిలో విద్యార్థులు గొడవపడడం గమనించి అక్కడకు వెళ్లి గొడవను సద్దుమణిగేలా చేయడానికి ప్రయత్నిస్తూ గొడవ కారకులైన విద్యార్థులను గట్టిగా మందలించాడని, దీంతో కూపోద్రిక్తులైన విద్యార్థులు దానిని అవమానంగా భావించి ఆ ఉపాధ్యాయుడి పై దాడికి పాల్పడడం ,ఒక భయానక వాతావరణం సృష్టించడంతో భయాందోళనకు గురైన ఉపాధ్యాయుడు గుండెపోటుతో మరణించాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దిగ్భ్రాంతి కర సంఘటన పట్ల ప్రభుత్వాలు మేధావులు ఉపాధ్యాయులు అందరూ ఆలోచించాలని అంతరించిపోతున్న విలువల పట్ల చర్చించాలని ఇలాంటి దుస్సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.అనంతరం టి పి టి ఎఫ్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చే అతి స్వేచ్ఛ క్రమశిక్షణ రాహిత్యానికి దారి తీస్తుందని ,ఈ క్రమశిక్షణ రాహిత్యమే విద్యార్థుల భవిష్యత్తుకు గొడ్డలి పెట్టు లాంటిదని ఆయన హెచ్చరించారు. గురువుల పట్ల విద్యార్థులు భయభక్తులు కలిగి ఉండాలని అప్పుడు మాత్రమే విద్యార్థులను సరైన మార్గంలో నడిపించడానికి ఆస్కారం ఉంటుందని ఆయన అన్నారు . విద్యార్థుల ప్రవర్తన బాగా లేని సందర్భంలో వారిని మందలిస్తే వారి తల్లిదండ్రులు వచ్చి ఆ ఉపాధ్యాయుడిని తిట్టడం లాంటివి ఆ పిల్లల ముందే చేస్తే ఉపాధ్యాయుడు పట్ల ఆ పిల్లలకు చులకన భావం ఏర్పడి ఉపాధ్యాయుడి పట్ల భయాన్ని కోల్పోతున్నారని అన్నారు. అంతే కాకుండా ప్రభుత్వాలు చట్టాలు అన్నీ కూడా విద్యార్థులను దండించొద్దని చెప్పడం , మరియు సోషల్ మీడియా కూడా వారు వక్రమార్గంలో పోవడానికి కారణమవుతున్నాయని అన్నారు.భవిష్యత్తులో మంచి సమాజం ఏర్పడాలి అంటే అది కేవలం ఉపాధ్యాయుల ద్వారా మాత్రమే సాధ్యమవుతుందనే విషయాన్ని ఎవరూ మరువరాదన్నారు విద్యార్థులను ఉత్తములు గా మార్చడం కేవలం గురువులతో మాత్రమే సాధ్యమని, వారిలో నైతిక విలువలను సామాజిక స్పృహను,సమాజం పట్ల తన బాధ్యతను గుర్తించగలిగేలా చేసే ఒక వ్యక్తి ఉపాధ్యాయుడు మాత్రమే అని గుర్తించాలన్నారు. అలాంటి వ్యక్తిని సమాజం గౌరవించినప్పుడే దేశం కూడా సుభిక్షంగా ఉంటుందని, ఇలాంటి దుస్సంఘటనలు పునరావృతం కావని అన్నారు. తప్పులు చేస్తే శిక్షించడానికి చట్టం ఉంటే అసలు తప్పులే చేయకుండా ఉంచడానికి ఉపాధ్యాయులు ఉన్నారనే విషయం కూడా మరవరాదన్నారు.9వ తరగతి విద్యార్థులే ఈ దుస్సంఘటనకు పాల్గొనడం అంటే అందరు తీవ్రంగా ఆలోచించాల్సిన విషయమనీ అన్నారు.టిపిటిఎఫ్ కార్యదర్శి వీసం నరసయ్యతో పాటు ఉపాధ్యాయులు రమేష్, శ్రీను, లింగమూర్తి , సుధాకర్ శిరీష, పద్మ, నాగమణి రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.

# మూడు ఇసుక టాక్టర్లు పట్టివేత

**● తాసిల్దార్ నాగరాజు**



**తొలి అక్షరం/నర్సింహులపేట డిసెంబర్ 5:** రాత్రి వివిధ ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ మరియు పోలీసులు సిబ్బంది వారు పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో పెట్టినట్లు స్థానిక తహసిల్దార్ నాగరాజు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు ఇసుక అక్రమ రవాణా చేసిన, ట్రెంచ్ లను ధ్వంసం చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించనైనది.. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ మండలం కేంద్రంలోని కౌసల్యదేపల్లి. రామన్నగూడెం. పకీర తండా ఆకేరు వాగులు అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు

# యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ ఉపాధ్యక్షుడిగా మొహమ్మద్ జాఫర్ ఘనవిజయం...



**తొలి అక్షరం/కరీంనగర్, డిసెంబర్ 05:** యూత్ కాంగ్రెస్ కరీంనగర్ కార్పొరేషన్ ఉపాధ్యక్షుడిగా మొహమ్మద్ జాఫర్ ఘన విజయం సాధించి ఎన్నికయ్యారు. ఇటీవలే యూత్ కాంగ్రెస్ ఎన్నికలు జరగగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్ష పదవిని దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీలోని అగ్ర నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారం నిర్వహించారు. మమ్మురంగా ప్రచారం చేసినప్పటికీ హెూరాహెూరీగా జరిగిన యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ ఉపాధ్యక్ష ఎన్నికల్లో మొహమ్మద్ జాఫర్ ఉపాధ్యక్ష పదవిని దక్కించుకున్నారు. బుధవారం సాయంత్రం ఎన్నికల ఫలితాలను యూత్ కాంగ్రెస్ అఫీషియల్ వెబ్సైట్ లో విడుదల చేసింది. కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మొహమ్మద్ జాఫర్, ఈ సందర్భంగా మొహమ్మద్ జాఫర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువ వికాసం పేరుతో గడచిన రాష్ట్ర చరిత్రలో ఏ ప్రభుత్వం కేటాయించనని విధంగా, కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు (57) వేల ఉద్యోగాలను ఒకే సంవత్సరంలో భర్తీ చేయడం రేవంత్ రెడ్డి సర్కార్ ఘనత అని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో యూత్ కాంగ్రెస్ ను కార్పొరేషన్ లో పూర్తిస్థాయిలో బలోపేతం చేసి రాబోయే కార్పొరేషన్ ఎన్నికలకు అన్ని డివిజన్లలో యూత్ కాంగ్రెస్ సైనికులను తయారు చేసి ఈ సమయం చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా కార్పొరేషన్ స్థాయి నాయకులందరికీ యూత్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు తనకు ఓటేసిన ప్రతి ఒక్క యువతకు కృతజ్ఞతాభి వందనాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేస్తామని యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్ష బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రేఖ అనిల్



**తొలిఅక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 5:** కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రేఖ అనిల్ యాదవ్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడుగా ఎన్నికైన అంచల ంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల ప్రధాన కార్యదర్శిగా చక్కటి గౌరవ గుర్తింపు పలుకుబడి కలిగిన నాయకుడిగా ఎదుగుతున్న మీకు నా యొక్క హృదయపుర్వక హార్దిక శుభకాంక్షలు, కాంగ్రెస్ పార్టీ కి అనుకూలమైన పోస్టలకు తెరాస పార్టీ కి వ్యతిరేక పోస్టులు బర్త్ డే శుభాకంక్షలు పార్టీ ప్రోగ్రాం లు ధర్నాలకు, ఇన్ని రోజులు ప్రాధాన్యత ఇచ్చిన, ఇక నుండి ఎమ్మార్వో ఆఫీస్,ఎంపీడీవో ఆఫీస్ ఈజిఎస్ ఆఫీస్, వెలుగు ఆఫీస్,పోస్ట ఆఫీస్,పోలీస్ స్టేషన్ కరెంట్ ఆఫీస్,హౌసింగ్ ఆఫీస్ ఆర్డబ్ల్యూఎస్ ఆఫీస్, పిఆర్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటూ, పేద బడుగు బలహీన వర్గాల యువతకు, ప్రజలకు యువజన కాంగ్రెస్ మిత్రులు ప్రధాన కార్యదర్శిగా అనిల్ కు సంప్రదిస్తే సమస్య పరిష్కారం అయ్యే విధంగా ముందు ముందు నడుచుకోవాలని మిమల్ని నమ్ముకున్న కాంగ్రెస్ మిత్రులను నడిపియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. కొందరు అధికారం వచ్చాక గతం మర్చిపోతున్నరు మందుకు,విందు కి బానిస అయితున్నారు, మండల భవిష్యత్తు నాయకునిగా అయ్యే విదంగా శ్రమించాలనీ నాకుసహకరించిన నరసింహుల పేట డోర్నకల్ ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సభ్యుల మండల కాంగ్రెస్ పార్టీ ముందల.అధ్యక్షులు రమేష్ రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ. హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు. తెలిపారు.

## ప్రమాద వశాత్తూ విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 5:** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నరసింహుల గూడెం గ్రామాల్లో గురువారం రాత్రిచోటు చేసుకున్నది. స్థానికులు బంధువుల కథనం ప్రకారం నరసింహులగూడెం గ్రామానికి చెందిన పెద్దగోని నరసయ్య (45) తన ఇంట్లో కరెంటు రిపేర్ చేస్తుండగాప్రమాద వశాత్తూ విద్యుత్ ప్రవాహానికి అపస్మారక స్థితిలోకి పోవడం జరిగిందని, ఈ ప్రమాదాన్ని కుటుంబ సభ్యులు గమనించి వెంటనే చికిత్స నిమిత్తం చికిత్స నిమిత్తంమహబూబాబాద్ జిల్లా కేంద్రాని ఓ ప్రైవేట్ హాస్పిటల్ తరలించగా వైద్యులు నరసయ్యను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించారు. మృతుడు నరసయ్యకుభార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు వెల్లడించారు.

## ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలో దైవజనురాలు ప్రీతా జడ్సన్‌కు మహిళ దైవజనులు ఘన సన్మానం

**తొలి అక్షరం/కేసముద్రం, డిసెంబర్ 5:** మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్ అప్పాల పేతురు అధ్యక్షతన ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలు సిలోయమ్ ప్రార్థన మందిరంలో ఈరోజు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు గిఫ్ట్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీస్ దైవజనురాలు ప్రీతా జడ్సన్ మరియు మాహబుబాబాద్ శాసనసభ సభ్యులు భూక్య మురళి నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ దైవజను రాళ్లు పిల్లి సరిత, బ్యూలా సరిత, సుజాత, కోమల, రాహేలు, శారద, కల్పన, పద్మ, బనిశెట్టి విజయ తదితరులు పాల్గొన్నారు కలిసి ప్రీతి జడ్సన్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రతి జడ్సన్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు లోకానికి ప్రేమ దయ కనికరం చూపించారని క్రీస్తు మార్గంలో రక్షణ ఉందని ప్రతి ఒక్కరు సత్యాన్ని తెలుసుకోవాలని ఆమె అన్నారు





# పారిశ్రామికంగా బుగ్గపాడు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు: మంత్రి శ్రీధర్ బాబు

**● మహిళలను కోటీశ్వరులు చేసేందుకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ● మహిళలకు ప్రత్యేక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించాలి ● బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక కేటగిరీలో సబ్సిడీలు అందిస్తాం ● రైతుల ఆదాయం పెరిగేలా ఆహారశుద్ధి పరిశ్రమలను స్థాపించాలి ● సత్తుపల్లి మండలం బుగ్గపాడు ఫుడ్ పార్కును ప్రారంభించిన మంత్రులు**






**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 5:** పారిశ్రామికంగా బుగ్గపాడు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. గురువారం సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా ఫుడ్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్, టి.జి.ఐ.ఐ.సి. చైర్మన్ టి.నిర్మల జగ్గా రెడ్డి, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావులతో కలిసి పాల్గొన్నారు. సభాస్థలి వద్ద తెలంగాణ నూనె గింజల ఉత్పత్తిదారులు సహకార సమాఖ్య లిమిటెడ్, తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, కోకోనట్ డెవలప్మెంట్ బోర్డు వారు ఏర్పాటు చేసిన వ్యవసాయ స్టాల్ లను మంత్రులు, ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం సభాస్థలిపై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా చైతన్య వంతమైన జిల్లా అని, రాజకీయంగా, విద్యా పరంగా ముందు ఉన్న జిల్లా ఖమ్మం జిల్లా అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళ రావు సత్తుపల్లి నుంచి ప్రాతినిధ్యం వహించారని, అదేవిధంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హయంలో ఇక్కడ రోడ్లు, కాలువలు వంటి అనేక అభివృద్ధి పనులు చేశారని అన్నారు. బుగ్గపాడు గ్రామంలో మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు కోసం ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో భూమిని కేటాయించడం జరిగిందని, గత పాలకులు ఈ ఫుడ్ పార్క్ పై నిర్లక్ష్యం వహించగా, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మౌళిక వసతుల పనులలో వేగం పెంచి నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి తుమ్మల ప్రతి రోజు ఈ ఫుడ్ పార్క్ ను ప్రస్తావిస్తూ, ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను సంప్రదించి ఫుడ్ పార్క్ లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా డిప్యూటీ ముఖ్యమంత్రి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన లేకపోయారని మంత్రి తెలిపారు. ఐటి రంగం, ఉపాధి కల్పన జరగాలని, స్థానిక నిరుద్యోగ యువతకు బంగారు భవిష్యత్తు కల్పించాలని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దామని, నేడు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలను కోటీశ్వరులను చేసే కార్యక్రమానికి నాంది పలికామని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకుంటే అవసరమైన శిక్షణ అందిస్తామని అన్నారు. మహిళలు ఏర్పాటు చేసే పరిశ్రమల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో నూతనంగా రూపొందించిన ఎం.ఎస్.ఎం.ఈ. పాలసీ ప్రకారం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలకు ప్రత్యేక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. సత్తుపల్లిలో మహిళలతో ఏర్పాటు చేసే ఇండస్ట్రియల్ పార్కుకు అవసరమైన స్థలాన్ని గుర్తించాలని, త్వరలోనే అక్కడ మౌళిక వసతులు కల్పిస్తామని మంత్రి కలెక్టర్ కు సూచించారు. ఖమ్మంలో గ్రానైట్, రైస్ మిల్లర్లు, జిన్నింగ్ మిల్లు, మొదలగు 2300 పైగా పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో 10 వేల ఎం.ఎస్.ఎం.ఈ. పరిశ్రమలు ఏర్పాటు కావాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు ద్వారా రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతోందని మంత్రి తుమ్మల విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలో అందుబాటులో ఉన్న రా మేటిరియల్ వ్యాల్యూ అడిషన్ చేస్తూ శాస్త్రీయ బద్దంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ఆహ్వానం పలుకుతామని, రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలకు సబ్సిడీలు అందిస్తూ స్థానిక యువతకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాలలో వాటా కల్పించింది ప్రజా ప్రభుత్వం మాత్రమేనని, ఇక్కడ పవర్ ప్లాంట్ ఏర్పాటు ప్రతిపాదనలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. ఫుడ్ పార్క్ లో అధిక పరిశ్రమలు తీసుకుని వచ్చి ఈ ప్రాంత రైతులు పండించే జామ, కొబ్బరి కాయ, ఆయిల్ పామ్, మొదలగు పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని అన్నారు. బుగ్గ పాడు మెగా ఫుడ్ పార్క్ లో మొత్తం 200 ఎకరాలకు పైగా అందుబాటులో ఉందని, దీనిని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొని రావాలని అన్నారు. ఆహార శుద్ధి పరిశ్రమల ద్వారా రైతుల ఆదాయం పెరగాలని, అటువంటి పరిశ్రమలు టి.జి.ఐ.ఐ.సి. అధికారులు తీసుకొని రావాలని అన్నారు. గతంలో వైయస్సార్ హయాంలో శంకుస్థాపన చేసిన ఫుడ్ పార్క్ ను నాబార్డు నుంచి నిధులు తీసుకుని వచ్చి అవసరమైన వసతులు కల్పించామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఫుడ్ పార్క్ పరిధిలో లక్ష ఎకరాల వరకు భూమి ఉందని, ఇక్కడ పండించే పంటలు ఆహార శుద్ధి పరిశ్రమకు ఉపయోగపడతాయని అన్నారు. మంత్రి తుమ్మల మార్గదర్శకంలో జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు చర్యలు తీసుకుంటున్నామని, ఖమ్మం జిల్లాలో 9 వేల ఎకరాలలో ప్రస్తుతం ఆయిల్ పామ్ పంట సాగు జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం 6 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరించే దిశగా కృషి చేస్తున్నామని అన్నారు. అదే విధంగా రెండు వేల ఎకరాలలో పండ్లు, కూరగాయల పంట పెరిగే దిశగా పని చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, టి.జి.ఐ.ఐ.సి ఈ.డి పవన్ కుమార్, కల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారి రాజేంద్ర గౌడ్, జిల్లా హార్టికల్చర్ అధికారి మధుసూదన్, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ సీతారాములు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాట్లాడనీకే కొంచమైనా సిగ్గు శరం ఉండాలి

**● గుళ్ళు గోపురాల పేరుతో మతాల మధ్య ప్రజల మధ్య చిచ్చుపెట్టే పార్టీ మీది ● బిజెపి పాలిత రాష్ట్రాలలో ఒక్క రాష్ట్రంలోనైనా రుణమాఫీ జరుగుతుందా ● 60 రూపాయల పెట్రోలు 120 రూపాయలకు పెంచిన ఘనత మీది కాదా ● అదాని అంబానీలను పెంచి పోషిస్తున్నది మీరు కాదా ● లక్షల కోట్ల రూపాయలు ఎగ్గొట్టే వారికి మాఫీ చేస్తున్నది మీరు కాదా ● సంవత్సర కాలంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నది మీరు కాదా ● మీరు తీయించిన జీరో అకౌంట్ లన్ని జీరో కాలేదా**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్05:** మాట్లాడనికే కొంచమైనా సిగ్గు శరం ఉండాలి, మీ బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఒక్క రాష్ట్రంలోనైనా రైతులకు రుణమాఫీ జరుగుతుందా, ఏ ఒక్క రాష్ట్రంలోనైనా పేదలకు200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వడం జరుగుతుందా, ఏ ఒక్క రాష్ట్రంలోనైనా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జరిగిందా, కోట్ల రూపాయల డబ్బులు తీసుకుని ఎగ్గొట్టే వాళ్లకి మీ ప్రభుత్వం మాఫీ చేస్తుందని, పేదల గురించి పట్టించుకున్న పాపాన ఏ ఒక్కరోజు కూడా పోలేదని బుధవారం నాడు బిజెపి నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పత్రికా సమావేశానికి గురువారం కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ నాయకుడు రఘు, చెన్నయ్య, రాజేందర్ రెడ్డి, శ్రీనివాసులు కౌంటర్ ఇస్తూ ధ్వజమెత్తారు. షాద్నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అమృత పథకం కింద వచ్చిన నిధులు కేంద్ర ప్రభుత్వానివి కావంటూ, ఫేస్ వన్ లో మిగిలిపోయిన మిషన్ భగీరథ పనుల కింద వచ్చిన నిధులంటూ, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి కడుతున్న టాక్స్ ల నుంచి వచ్చిన నిధులు అంటూ అవి బిజెపి ఎంపీ తెచ్చిన నిధులని చెప్పుకోవడం వారికే చెల్లిందన్నారు. డీకే అరుణ హక్కులు కాలువ రావడానికి మాకు ఏ ఉద్దేశం లేదంటూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి తమ తమ హక్కులుంటాయంటూ, షాద్ నగర్ చరిత్రలోనే అలాంటి సంఘటనలు జరగలేదని వారికి ఏమైనా అలాంటి ఉద్దేశం ఉంటే అధికారులు అడిగి తెలుసుకోవచ్చు అన్నారు. అభివృద్ధి జరగడానికి అన్ని పార్టీలను కలుపుకొని, అభివృద్ధి పథంలో ముందుకు వెళు తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అంటూ ఆ ఘనత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కే దక్కిందన్నారు. లగచర్ల ఘటనలో ఎవ్వరి వద్ద భూములు లాక్కునే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేయదని ఇందిరమ్మ కాలము నుండి ఈనాటి వరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద ప్రజలకు ఎన్నో భూములు ఇచ్చి ప్లాట్లు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే అన్నారు. కొందరు పార్టీ కాదు అందరి పార్టీ అంటూ షాద్ నగర్ నియోజకవర్గానికి 457 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ది అన్నారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వం పెండింగ్లో ఉంచిన పనులకు 2005 కోట్ల పై చిలుకు నిధులు మంజూరు చేయించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆ ఘనత కూడా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దే అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి పార్టీ సంవత్సరానికి నిరుద్యోగ యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ మోసం చేశారని, 60 రూపాయల పెట్రోల్ను 120 రూపాయలకు పెంచిన ఘనత కూడా బిజెపి దేనిని, జీరో అకౌంట్ లో తెరిపించి అకౌంట్లను కూడా జీరో చేశారని, అతని అంబానీలకు కొమ్ము కాయడం తప్పితే బిజెపి చేసింది ఏమీ లేదన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాశంలోంటోడని, ఆకాశం మీద ఉమ్మి వేస్తే తిరిగి మన పైన పడుతుందంటూ, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుపేద రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశాడని, 200 యూనిట్ల లోపు ప్రతి గృహానికి ఉచిత కరెంటు ఇచ్చాడని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేశాడని, పంటలు పండిస్తున్న రైతన్నకు కష్టం కలగొద్దని సన్నగుడ్లకు క్వింటాలకు 500 బోనస్ చెల్లించాడని, విద్యార్థిని విద్యార్థులకు కష్టం నష్టం కలగొద్దని 5000 మందికి టీచరు ఉద్యోగాలు కల్పించి, హాస్టల్ విద్యార్థులకు 40 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచి, పేద విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా అత్యద్భుతమైన నాణ్యతతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తుందని, విద్యా వైద్యం పైన ప్రత్యేక శ్రద్ధతో గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురైన ఎన్నో మంచి పనులను ఒక సంవత్సర కాలంలోనే అభివృద్ధిలోకి తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గురించి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అంబలి కేంద్రాలు పెట్టి నేను గెలిచినా గెలవకుండా మీకు ఎల్లప్పుడూ సదా అందుబాటులో అంబలి కేంద్రాలు ఉంటాయని, ఓడిపోయిన తర్వాత వాటిని బందు చేసి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తానని మోసం చేసి, ఎన్నికలప్పుడు పట్టగొలుసుల కార్యక్రమానికి తెరలేపిన సోయి లేనోడా, మా ఎమ్మెల్యేని విమర్శించేది అంటూ ఘాటుగా విమర్శించారు. వ్యాపారాలు చేసుకుని ప్రజలను మోసం చేసే విష్ణువర్ధన్ రెడ్డి బిజెపి పార్టీ గురించిమాకు తెలియదా, గుళ్ళు గోపురాల పేరుతో మతాల మధ్య చిచ్చు పెట్టేది మీరు కాదా, 130 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఎలాంటిదో ప్రజలకు తెలుసు అంటూ అన్ని వర్గాలను కలుపుకుని పోయి షాద్నగర్ నియోజకవర్గం వర్గాన్ని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ గా తయారు చేయాలనుకుని అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న మా ఎమ్మెల్యే నా నువ్వు విమర్శించేది ఇకనైనా నీ స్థాయి తెలుసుకుని మాట్లాడు అంటూ ధజమెత్తారు.

## కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు కాంగ్రెస్‌తోనే సాధ్యం

**- మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా జరుపుల విజయ్ నాయక్**



**తొలి అక్షరం/మరిపెడ, డిసెంబర్ 5:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం బాల్య తండా గ్రామానికి చెందిన విజయ్ నాయక్ ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో బుధవారం వెలువడిన ఫలితాలలో మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా యువ కాంగ్రెస్ నాయకుడు గెలుపు పొందినట్లు తెలిపారు. విజయ్ నాయక్ మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్క యువ ఓటర్లకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న, అదేవిధంగా జిల్లా స్థాయిలో, అసెంబ్లీ స్థాయిలో, మండల స్థాయిలో వివిధ స్థానాల్లో గెలిచిన యువజన కాంగ్రెస్ నాయకు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న, అదేవిధంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆశీస్సులు అందించాలని వారికి నా ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు. వారి ఆదేశానుసారం నీబద్ధతతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లో వస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా చూస్తూ రాష్ట్ర, జిల్లా, మండల నాయకుల సహకారం తో నిరంతరం కాంగ్రెస్ పార్టీకి పాటుపడతానని తెలుపుతున్న ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని తెలిపినారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్5:** హాసన్పర్తి మండల పరిధిలోని పెంబర్తి గ్రామానికి హనుమకొండ కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి తల్లి పింగిలి సౌదామని దశదిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు,తెలంగాణ రాష్ట్ర అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు లు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం

**- తొర్రూర్ ఎంపీడీవో నర్సింగరావు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 05:** మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం అని తొర్రూర్ ఎంపీడీవో నర్సింగరావు అన్నారు. తొర్రూర్ పట్టణ కేంద్రంలోని గురువారం అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా దినోత్సవం సందర్భంగా మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సంస్థ ప్రతినిధులను సన్మానిస్తున్న తొర్రూర్ ఎంపీడీవో నర్సింగరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముందు ముందు మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో తన సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

